క్లుప్తంగా

రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతి రాముడు

పాణ్యం: మండల పరిధిలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో 62వ ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా గురువారం రక్తదాన శిబిరాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతిరాముడు ప్రారంభించారు. స్థానిక మెడికల్ కళాశాలలో ప్రతి ఏడాది జాతీయ ఫార్మసీ వారోత్సాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రక్తదానం చేసిన వారికి చైర్మన్ ప్రశంసపత్రాలు అందజేశారు.

విజయవాడకు రైలు నడపాలి

కల్లూరు: కర్నూలు నుంచి విజయవాడకు ప్రతిరోజు రైలు నడపాలని సీఐటీయూ మండల కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. గురువారం ఉలిందకొండ రైల్వే స్టేషన్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మధు మాట్లాడుతూ పంచలింగాల వద్ద ఉన్న రైల్వే వ్యాగిన్ వర్క్ షాప్‌ను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. రాయచూరు–కాకినాడ, కర్నూలు–మచిలీపట్నం రైళ్లను పునరుద్ధరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో రాజు, లింగన్న, మారెన్న, పూలరంగడు, రామాంజనేయులు, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల మాధవుడి హుండీ ఆదాయం లెక్కింపు



నగదును లెక్కిస్తున్న సిబ్బంది

కోడుమూరు రూరల్ : మండలంలోని గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ మాధవస్వామి హుండీని గురువారం ఆలయ అధికారులు లెక్కించారు. 2023 మార్చి 20వ తేదీ నుంచి నవంబర్ 23వ తేదీ వరకు స్వామి వారికి భక్తులు హుండీల్లో వేసిన నగదును ఆలయ అధికారులు లెక్కించగా, శాశ్వత హుండీ ద్వారా రూ.2,52,004, అన్నదానం హుండీ ద్వారా రూ.1,23,302,మొత్తం రూ.3,75,306ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ గురురెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ మేటీలకు శిక్షణ



మేటీలకు ఫారంపాండ్ నిర్మాణాలపై శిక్షణ ఇస్తున్న అధికారులు

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ మేటీలకు ఏపీఓ లక్ష్మన్న శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడో రోజు సి.బెళగల్, కంబదహాల్, చింతమానుపల్లె, మారందొడ్డి, బురాన్‌దొడ్డి గ్రామాలకు చెందిన మేటీలకు శిక్షణ ఇచ్చారు.ఇందులో భాగంగా మేటీలకు పనుల కల్పనలో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిధంగా కూలీలు చేసిన కొలతలను తీసుకునే పద్ధతులను, ఫారం పాండ్ నిర్మాణాలపై ఎంసీఓ సుధాకర్ విపులంగా వివరించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాలలో అడిగిన వారందరికి ఉపాధిహామీ పనులను కల్పించాలన్నారు. కూలీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీ పృథ్వీరాజ్, టీఏలు, ఎఫ్ఏలు ఉన్నారు.

భగవద్గీత పారాయణం

కర్నూలు కల్చరల్: గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో భగవద్గీతలోని 18 అధ్యాయాలను పారాయణం చేశారు. గురువారం సంకల్ బాగ్‌లోని గీతా ప్రచార ధామంలో చిన్మయ మిషన్ జిల్లా బాధ్యులు స్వామిని సుప్రేమానంద ఆధ్వర్యంలో పారాయాణం జరిగింది. డిసెంబర్ 23వ తేదీన గీతా జయంతి రోజున 1000 మందితో గీతా పారాయణం చేయనున్నట్లు స్వామిని సుప్రేమానంద పేర్కొన్నారు.

మృతదేహం లభ్యం

కర్నూలు: కర్నూలులోని కేసీ కెనాల్‌లో గల్లంతైన బుధవారపేటకు చెందిన అంబారి శివ (26) మృతదేహం బయటపడింది. ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం తన బంధువులైన కలసి స్నానం చేయడానికి కొత్త అయ్యప్పస్వామి గుడి దగ్గర ఉన్న కేసీ కెనాల్ వద్దకు చేరుకున్నారు. శివ కేసీ కెనాల్‌లో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి నీళ్లలో పడి గల్లంతయ్యాడు. గురువారం ఉదయం 8 గంటల సమయంలో బ్రాహ్మణకొట్కూరు శివారులో కేసీ కెనాల్ ఒడ్డున నీటిపై మృతదేహం తేలియాడుతుండగా తల్లి లక్ష్మీదేవి గుర్తించి మూడవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ కేంద్రానికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నవరత్నాలతో ప్రతి గడపకూ లబ్ధి

- అర్హత ఉంటే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు
- మళ్లీ సీఎంగా జగన్‌ను ఆశీర్వదిద్దాం
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి
- మంచాలకట్టలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

గడివేముల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న నవరత్న పథకాలతో రాష్ట్రంలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘనాథరెడ్డిల ఆధ్వర్యంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ వృద్ధులను, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

టీడీపీ హయాంలో అన్ని పథకాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలకే లభించేవని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పుడు ఆ సమస్య లేదన్నారు. టీడీపీ వారైనా సరే అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత టీడీపీ పాలనకు ఈ నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ అందించిన పాలనలో తేడాను గమనించాలని కోరారు. టీడీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు శివానందరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కత్తి శ్రీధర్, రఘుమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఇష్ట దైవాన్ని స్మరించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాములమ్మ, లక్ష్మమ్మ, శీతలాదేవి, రామేశ్వరస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని విగ్రహాలకు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను నిర్వాహకులు రామేశ్వరరావు, ద్వారం శ్రీనివాసరెడ్డి, రమణ సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం నాగేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వనదేవతల ప్రతిష్ఠోత్సవాలు

గడివేముల: మండల కేంద్రమైన గడివేములలోని కొర్రపాలూరు రస్తాలోని కుందూనది ఒడ్డున ఉన్న రాములమ్మ వనంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వనదేవతల ప్రతిష్ఠోత్సవాలు గురువారం ముగిశాయి. శ్రీ రాములమ్మ, లక్ష్మమ్మ, శీతలాదేవి, రామేశ్వరస్వామి విగ్రహాలకు ఉదయం ప్రభాత పూజ, ప్రతిష్ఠా హోమము, చండీ హోమములు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు పురోహితులు ఆదినారాయణశర్మ తెలిపారు. భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు.



చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం



సంక్షేమ పథకాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్
- గార్గేయపురంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే

కర్నూలు కల్చరల్: ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గురువారం 'మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ధి జరిగిందో తెలియజేసేలా సంక్షేమ పథకం బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలు సీఎం జగనన్న నవరత్నాలలో భాగంగా ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష నగదు బదిలీ ద్వారా గ్రామానికి మొత్తంగా రూ.21,57,52,977 లబ్ధి చేకూరిందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా, కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కాబట్టే మళ్లీ మన ఆంధ్రప్రదేశ్‌కి జగనే కావాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రసన్న కుమార్, వైస్ ఎంపీపీ నెహెమ్యా, ఎంపీటీసీ జ్యోతిలత, సర్పంచ్ సోమేశ్వరి, మండల అధ్యక్షుడు మాబాషా, నాయకులు ఏసేపు, సురేష్, సుల్తాన్, గౌతమ్, అజిత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



కల్లూరు అర్బన్ 20వ వార్డులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



వెంకటగిరిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు



కానాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తిప్పన్న

ఓర్వకల్లు : పేదల సంక్షేమమే అజెండాగా సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని మండల అధ్యక్షుడు తిప్పన్న అన్నారు. గురువారం ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో ఈఓఆర్‌డీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఓర్వకల్లు మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్ బాషా, శకునాల సర్పంచు జంగం రాధిక, ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, శివారెడ్డి, మల్లెం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

కల్లూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని కల్లూరు అర్బన్ క్లస్టర్–1 అధ్యక్షుడు భీమా శంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 20వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. వార్డు సచివాలయంలో సంక్షేమ పథకాలను తెలిపే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జెండావిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రతిపక్షలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మిరెడ్డి, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

నాయకల్లు గ్రామంలో

మండల పరిధిలోని నాయకల్లు గ్రామంలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం ఈఓఆర్డీ రవికిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ రెడ్డి, చెట్లమల్లాపురం సర్పంచ్ భూపాల్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోడుమూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఈఓఆర్డీ మంజుల సూచించారు. గురువారం మండలంలోని వెంకటగిరి గ్రామ సచివాలయంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నేతలు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌యాదవ్, వార్డుమెంబర్ మునెమ్మ, నాయకులు మధుమోహన్‌రెడ్డి, బలరాం, రామగిడ్డయ్య, చిన్నారెడ్డి, రంగన్న పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాలు కుదరడం లేదని..

కల్లూరు: ఉలిందకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని పుసులూరు గ్రామానికి చెందిన యువకుడు పెళ్లి సంబంధాలు కుదరడం లేదని జీవితంపై విరక్తి చెంది బలవన్మరణం చెందాడు. ఎస్ఐ నల్లప్ప తెలిపిన వివరాలు... పుసులూరు గ్రామానికి చెందిన కె.నారాయణ(24) చిన్నప్పటి నుంచి తిక్క తిక్కగా ప్రవరిస్తూ పనీపాట లేకుండా తిరిగేవాడు. పెళ్లి చేస్తే బాగు పడతాడని తల్లిదండ్రులు భావించి సంబంధాలు చూస్తుండగా ఎక్కడా కుదరడంలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం సాయంత్రం కళ్లందొడ్డిలో పురుగుల మందు తాగాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కొలుకోలేక గురువారం మృతి చెందాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

రాజీయే రాజ మార్గం



మాట్లాడుతున్న ఎస్ఐ మన్మథ్‌విజయ్

సి.బెళగల్: కేసులలో రాజీయే రాజమార్గమని ఎస్ఐ మన్మథ్‌విజయ్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసులు సత్వర న్యాయ మేళా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పెట్టీ కేసుల బాధితులు, ఫిర్యాదు దారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించారు. అదేవిధంగా పలు గ్రామాలలో నమోదైన కేసులలో వ్యక్తుల మధ్య రాజీ కుదిర్చారు. అనంతరం ఆయన నివేదికలను ఉన్నతాధికారులకు చేరవేశారు.

టీటీడీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

కల్లూరు: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో యాగంటి క్షేత్రంలో ఈ నెల 26న, కర్నూలు నగరం ఎస్ఏపీ (ఏపీఎస్పీ బెలాలియన్ మైదానంలో) ఈ నెల 27న, డిసెంబర్ 8న కాల్వబుగ్గలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నాలని కొరారు. కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. దీపోత్సవానికి హాజరయ్యే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలన్నారు. పూజ కార్యక్రమంలో పాల్గొన్న వారి తగిన ప్రతిఫలం దక్కుతుందన్నారు. కర్నూలులో జరిగే కార్యక్రమానికి మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో రవిచంద్ర పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన పొత్తు వల్ల ఓరిగిందేమీలేదు

టీడీపీ, జనసేన పోత్తు విషయంపై విలేకరులు ఎమ్మెల్యేను ప్రశ్నించగా.. టీడీపీ, జనసేన పొత్తు వల్ల ఓరిగిందేమిలేదని ఎమ్మెల్యే అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగుతే రాష్ట్రం మరో శ్రీలంక మారుతుందని టీడీపీ నాయకులు విమర్శించారని, ఇప్పుడు టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోను అమలు చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎమవుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని.. మంచి చేసిన వారినే గెలిపిస్తారన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి



విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ మాత్ర వేస్తున్న దృశ్యం

కల్లూరు: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్రీయ బాలస్వాస్థ్య అధికారిణి హేమలత ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం చిన్నటేకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విఫ్స్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్త హీనత, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. హీమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పూర్తయిన తర్వాత బ్లూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్ర ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లికార్జున శెట్టి, ఏఎన్‌ఎం విజయకుమారి, ఆశా కార్యకర్త సులోచన తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు



సారా ఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు

ఓర్వకల్లు: మండలంలోని గుమ్మితంతండాలో నాటుసారా స్థావరాలపై కర్నూలు డీఎస్పీ కె.విజయశేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రూరల్ సీఐ కిరణ్‌కుమార్ రెడ్డి, ఓర్వకల్లు, నాగలాపురం ఎస్ఐలు, కర్నూలు సెబ్ ఎస్ఐ ప్రసాద్‌రావు, ఓర్వకల్లు పోలీసు సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. 2వేల లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసి, 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తండా ప్రజలకు సారా వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

ఎండిన పంటల పరిశీలన



కొత్తూరు వద్ద ఎండిన పంటలను పరిశీలిస్తున్న జేడీఏ వరలక్ష్మి

కోడుమూరు రూరల్ : మండలంలోని ప్యాలకుర్తి, కొత్తూరు గ్రామాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన పత్తి, జనుము, కంది పంటలను గురువారం సాయంత్రం జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి నందు వల్ల త్వరలో కేంద్ర బృందం జిల్లాలోని మండలాల్లో పర్యటించినుంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయాధికారిణి ఎండిన పంటలను పరిశీలిస్తున్నారు. అలాగే కోడుమూరు మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో నష్టపోయిన రైతుల జాబితాను కూడా పరిశీలించారు. జేడీఏ వెంట ఏడీఏ సాలురెడ్డి, ఏఓ రవి ప్రకాష్‌గౌడ్ ఉన్నారు.

వైభవంగా స్ఫటిక శివలింగ ప్రతిష్ఠ



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

కర్నూలు(అగ్రికల్చర్): కల్లూరు మండలంలోని పెద్దటేకూరు గ్రామంలో స్ఫటిక శివ లింగం ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం వేడుకగా జరిగింది. అలాగే వినాయక విగ్రహం, నంది విగ్రహం, ధ్వజ స్తంభం, శిఖర, కలష ప్రతిష్టా కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. కార్యక్రమానికి శివ సంగమేశ్వర శివ ఆరాధ్య స్వాములు ముఖ్యఅతిథిగా హాజరై ఆధ్యాతిక విషయాలపై భక్తులకు అవగాహన కల్పించారు. దైవ చింతనతోనే సమాజంలో శాంతిస్థాపన సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో రుక్మిణి పాండురంగస్వామి సంస్థానం మఠాధిపతి ఎల్లప్ప, రామనాయుడు, శ్రీరాములు, నరసింహరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం తనిఖీ

పాణ్యం: పాణ్యంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక విద్య రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులు గురువారం తనిఖీ చేపట్టారు. రిజిస్టర్లు, భవిత కేంద్రంలో యంత్రాల పని తీరుపై ఆరా తీశారు. అలాగే బోధనకు సంబధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐఈ (ఇంక్లూజివ్ ఎడ్యూకేషన్) కో ఆర్డినేటర్ రాధిక, జిల్లా కో ఆర్డినేటర్ రఘురామిరెడ్డి, ఎంఈఓ కోటయ్య, హెచ్‌ఎం మేరీ సునీత పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణకు రంగం సిద్ధం

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు నగరంలోని కొత్తపేట రైతుబజారు ఎస్టేటు అధికారి అక్రమాలపై విచారణకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ముగ్గురు అధికారులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు నారాయణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. వ్యాపారుల నుంచి ఎస్టేటు ఆఫీసర్ అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు ఇటీవల జేసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరపించాలని జేసీ నారపురెడ్డి మౌర్య ఆదేశించిన నేపథ్యంలో విచారణ కోసం టీమ్‌ను ఏర్పా టు చేశారు. బృందం ఇచ్చే నివేదిక మేరకు ఎస్టేట్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకుంటామని ఏడీఎం తెలిపారు.

తెలుగు భాష మధురమైనది



ప్రసంగిస్తున్న కొలుకలూరి ఇనాక్

కర్నూలు (సెంట్రల్): తెలుగు భాష మధురమైనదని, ప్రతి ఒక్కరూ తెలుగులో రాయడం, చదవటం నేర్చుకోవాలని ప్రముఖ రచయిత కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. గురువారం రాయలసీమ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొలకలూరి ఇనాక్ రచించిన సాహిత్య బహుముఖ తత్వం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ రచయిత చంద్రశేఖర కల్కూరా, రెక్టార్ కృష్ణారెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.టి.కె.నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనాక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే తెలుగు భాషపై ప్రతి ఒక్కరూ పట్టు సాధించాలన్నారు. అప్పుడే మహానుభావుల జీవిత చరిత్రను పుస్తకాల రూపంలో రూపొందించగలమన్నారు. కార్యక్రమంలో తెలుగు శాఖ ప్రొఫెసర్ అరుణ పాల్గొన్నారు.

నగరానికి సరికొత్త హంగులు

- మేయర్ రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- గుత్తి పెట్రోల్ బంకు సర్కిల్ వద్ద వెండర్, పార్కింగ్ జోన్లు ప్రారంభం



వెండర్ జోన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్, ఎమ్మెల్యే కాటసాని, కమిషనర్

కల్లూరు: కర్నూలు నగరాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దుతున్నామని నగర మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కమిషనర్ ఏ.భార్గవ్ తేజ అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 29వ వార్డు గుత్తి సర్కిల్ వద్ద రూ.40లక్షలతో నిర్మించిన వెండర్, పార్కింగ్ జోన్లను ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పార్కింగ్ జోన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహానగరాలకే పరిమితమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు నగరంలో జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నగరంలోని చిరు వ్యాపారుల జీవనోధి దెబ్బతినకుండా, వారి వల్ల ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండా, నిరుపయోగ ప్రదేశంలో మంచి ఉద్దేశంతో వెండర్ జోన్లను ఏర్పాటు చేశామన్నారు. వినూత్న ఆలోచనలతో నగరాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కమిషనర్ మాట్లాడుతూ ఏ.క్యాంపులో ఫ్రూట్స్ షాపుల కోసం వెండర్స్ జోన్ ఏర్పాటు చేసి వ్యాపారులకు ఉచితంగా ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, శ్వేతారెడ్డి, అరుణ, లక్ష్మీకాంతరెడ్డి, జయరాముడు, ఎస్ఈ వేణుగోపాల్, ఎంఈ షాకీర్, డీఈఈ గోపాలకృష్ణ, నాయకులు శివశంకర్‌రెడ్డి, ఉలిందకొండ రమణారెడ్డి, శివారెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.